క్లుప్తంగా

స్వచ్ఛ అవార్డులు




అవార్డు అందుకుంటున్న పాండు, రాంచందర్

జనగామ: పట్టణంలో అభివృద్ధి, స్వచ్ఛ కార్య క్రమాలతో ఉత్తమంగా నిలిచిన వార్డులకు గురువారం ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీసీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అవార్డులు, ప్రశంస పత్రాలు అందజేశారు. మారబోయిన పాండు–15వ వార్డు, గాదెపాక రాంచందర్–16, ఎండీ.సమ్మద్–28, వంగాల కల్యాణి మల్లారెడి–6, మంత్రి సుమ లతశ్రీశైలం–4, 25వ వార్డు ఉడుగుల శ్రీలత అవార్డులను అందుకున్నారు.

దాతల వితరణలు..
విద్యార్థులకు ప్రోత్సాహకాలు

లింగాలఘణపురం: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఆయా పాఠశాలల్లో దాతలు వితరణలు పదో తరగతిలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన వడిచర్లకు చెందిన నవాబుపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని రేగు స్నేహకు తహసీల్దార్ వినయలత రూ.10వేలు అదేవిధంగా క్లాంలో స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థిని నవ్యకు లెక్చరర్, దళిత రత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురాములు రూ.5వేల ప్రోత్సాహకాలు అందజేశారు. కుందారం ఉన్నత పాఠశాలకు దాతలు బిట్ల బాబు రూ.30వేల విలువైన వాటర్ ఫిల్టర్, ఎన్ఆర్ఐ మహ్మద్ హకీల్ ఫోర్టబుల్ సౌండ్ సిస్టమ్ అందించారు. నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మామిడాల రాములు తరఫున యాటెల్లి సుదర్శన్ రూ.1,500 చొప్పున నగదు పోత్సాహకాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బానోత్ రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు కందకట్ల నీరజ స్టేజి పరదాను, గణిత ఉపాధ్యాయురాలు గాదె జోసఫ్ బేబి మైకుకు సరిపడా 25 మీటర్ల కేబుల్ వైర్‌ను అందజేసినట్లు హెచ్ఎం తెలిపారు.

దాతల తోడ్పాటును వినియోగించుకోవాలి

దేవరుప్పుల: గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం అందించే దాతల ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ సూర్య రీజినల్ చైర్‌పర్సన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, ఫాస్ట్ డిస్టిక్ ప్రెసిడెంట్ రవినాయక్ సూచించారు. గురువారం మండలంలోని కడవెండి హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ సూర్య జనగామ సౌజన్యంతో యాదగిరి పదో తరగతి టాపర్లకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

సైన్ బోర్డు ఆవిష్కరణ

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లిలో రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రాస్‌రోడ్ వద్ద ప్రయాణ ప్రాంగణంపై ఏర్పాటు చేసిన ఐ లవ్ అక్కరాజుపల్లి సైన్ బోర్డును డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు, మాజీ సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, నాయకులు కిష్టయ్య, వీరన్న, నర్సింహులు, యాదగిరి, రాజ్‌కుమార్, హరిప్రసాద్, రవీందర్, అనూప్, రాజేందర్, తరుణ్, అక్తర్ పాల్గొన్నారు.

మహిళకు తీవ్ర గాయాలు

జనగామ: జిల్లా కేంద్రం ఆర్టీసీ చౌరస్తాలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు కాగా, భర్త తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. జనగామ మండలం శామీర్‌పేట గ్రామానికి చెందిన బాల్నె మల్లయ–సావిత్రి దంపతులు ద్విచక్రవాహనంపై లింగాలఘనపురానికి బయలుదేరారు. ఆర్టీసీ చౌరస్తా జంక్షన్ దాటే క్రమంలో హనుమకొండ నుంచి ఉల్లిగడ్డల లోడ్‌తో వస్తున్న బొలేరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సావిత్రికి తీవ్ర గాయాలు కాగా, స్వల్ప గాయాలతో బయట పడ్డ భర్త మల్లయ్యను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, స్థానికులు వెంటనే ఆమెను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహిళ కండీషన్ సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు.

శ్రీకాంతాచారికి నివాళి



దేవరుప్పుల: ప్రత్యేక తెలంగాణ మలి విడత ఉద్యమంలో కాసోజు శ్రీకాంతాచారి బలిదానం మరువలేనిదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రావిఎరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి బస్‌స్టేజీ వద్ద శ్రీకాంతాచారి జయంతి పురస్కరించుకొని స్మారక విగ్రహానికి పూలమాల వేసి నివాళులుర్పించారు.

జనగామ: బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు



జనగామ: జెండా ఎగుర వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున



జనగామ: జెండా ఎగుర వేసిన ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్



జనగామ: జెండావిష్కరణలో పజ్జూరి గోపయ్య తదితరులు



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలను గురువారం అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పార్టీలు, ప్రజా సంఘాల కార్యాలయాల్లో మువ్వన్నెల జెడాలు రెపరెపలాడాయి. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: క్యాంపు కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి తదితరులు



జనగామ: జెండాకు సెల్యూట్ చేస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ, సీఐ, ఎస్సైలు



జనగామ రూరల్: జెడ్పీ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



జనగామ: సెయింట్ పాల్స్‌లో.. ప్రిన్సిపాల్ మరియా జోసెఫ్, సీజీఐటీ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి



వందనం చేస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ: క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళశాలలో డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆర్‌డీఓ వెంకన్న



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో..



బచ్చన్నపేట: తహసీల్దార్ కార్యాలయంలో..



లింగాలఘణపురం: ఎంపీడీఓ కార్యాలయంలో..



జనగామ రూరల్: వడ్లకొండలో రైతులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



రఘునాథపల్లి: జెండాకు వందనం చేస్తున్న సీఐ



పాలకుర్తి: తహసీల్దార్ కార్యాలయంలో..



చిల్పూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



జనగామ: బహుమతులు అందుకున్న విద్యార్థులతో హరిశ్చంద్రగుప్త



జనగామ: 17వ వార్డులో కౌన్సిలర్ అనిత



తరిగొప్పుల: తహసీల్దార్ కార్యాలయంలో..



దేవరుప్పుల: 'బాలయేసు' పాఠశాలలో..



కొడకండ్ల: ఎంపీడీఓ కార్యాలయంలో..



జఫర్‌గఢ్‌లో.. తహసీల్దార్ శంకరయ్య



నర్మెట: భారీ త్రివర్ణ పతాకంతో విద్యార్థుల మానవహారం



దేవరుప్పుల: జాతీయ నేతల వేషధారణలో 'ప్రశాంతి' విద్యార్థులు

అటెన్షన్ ప్లీజ్



ప్రత్యామ్నాయ నీటి వసతిపై పట్టింపు కరువు

సాంకేతిక రంగాల పురోగతి పయనంలోనూ కనీస అత్యవసరాల ఉపయోగంలో ఏమిలేని ఏడారిలో ఆముదం చెట్టే మహా వృక్షం అన్న చందంగా ప్రత్యామ్నాయ నీటి వసతికి చేతిబోరు ప్రాధాన్యం నీళ్ల కష్టం వస్తే తప్ప తెలువదు. మండలంలోని కామారెడ్డిగూడెం దళిత కాలనీలోని గ్రంథాలయం సమీపంలో నీటి కరువు వేళ ఓ స్వచ్ఛంద సంస్థ చేతిబోరు వేస్తే నేటికీ వినియోగపడేలా పిచ్చిమొక్కల మధ్య దర్శనమిస్తోంది. స్వచ్ఛదనం–పచ్చదనం వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లోనైనా ఇలాంటి ప్రత్యామ్నాయ నీటి వసతుల మెరుగుపై పంచాయతీ నిర్వహణ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

- దేవరుప్పుల

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
కె.లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ
ఫోన్‌నంబర్ : 9281481682

బీఆర్ఎస్‌లో మాజీ జెడ్పీటీసీ చేరిక



బీఆర్ఎస్‌లో చేరుతున్న మారపాక రవి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండకు చెందిన స్టేషన్‌ఘన్‌పూర్ తాజా మాజీ జెడ్పీటీసీ మారపాక రవి గురువారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి మారపాక రవి బీఆర్ఎస్‌లో చేరడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి



తరిగొప్పుల: మాట్లాడుతున్న ఉప్పలయ్యగౌడ్

తరిగొప్పుల: కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్యగౌడ్ డిమాండ్ చేశారు. అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్రలో భాగంగా గురువారం మండలకేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోషయ్యగౌడ్, తాళ్లపల్లి పోషయ్య, కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నమడూరులో..

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల ప్రణాళికల హామీలు సత్వరమే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య డిమాండ్ చేశారు. గీతన్నల చైతన్య యాత్ర పురస్కరించుకొని చిన్నమడూరులో సంఘ కార్యాలయంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేశారు. ఉప్పునూతల అయోధ్య, భాస్కర్‌గౌడ్, వెంకటేష్, నరేష్ పాల్గొన్నారు.

గిరిజనుల సంస్కృతికి తీజ్ ప్రతీక

దేవరుప్పుల: గిరిజనుల జీవన సంస్కృతికి తీజ్ ఉత్సవాలు ప్రతీక అని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. గురువారం మాదాపురం రెవెన్యూ పరిధి లకావత్‌తండాలో గిరిజనుల యువతుల తీజ్ ఉత్సవాల్లో సామాజిక పెద్దలు పున్నంచంద్రు, జగన్,యాకు, జీమ్‌లాల్, ననుక, నర్సింహ్మా, భద్రు, సత్తమ్మ,భూలీ,వినోద,రంగి,జ్యోతి కలిసి ఆటపాటలో పాల్గొన్నారు. అలాగే ధర్మాపురం రెవెన్యూ పరిధి లక్ష్మణ్‌తండాలో తీజ్ ఉత్సవాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతిపల్లిలో దాటోడీ వేడుక

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లిలో గిరిజనులు పవిత్రంగా నిర్వహించుకునే సీత్లా భవాని పండగలో భాగంగా గురువారం దాటోడీ పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో గుగులోతు రాజు, బాలాజీ, లింగం, యాదగిరి తదితరులు ఉన్నారు.

విద్యుత్ అధికారుల 'పొలం బాట'

తరిగొప్పుల: వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమకు సమాచారం అందించాలని ఏఈ నాగేందర్ సూచించారు. మండలకేంద్రంలో గురువారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించి వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించారు. వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎస్ఏఈ మణిదీప్, ఎస్ఎల్ఏ అజీజ్, ఎస్ఎల్ఐ ఆనందం, ఎల్ఎం శ్రీనివాస్‌రెడ్డి, జేఎల్ఎం ఆంజనేయులు, కట్టర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

దేవరుప్పుల: మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును లకావత్‌తండాకు చెందిన జాటోత్ మౌనికకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు గురువారం అందజేశారు. సురేష్‌బాబు, ధర్మారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం ప్రతిపక్షాలకే సాధ్యం



దేవరుప్పుల: అపరిష్కృత ప్రజాసమస్యల పరిష్కారం ప్రతిపక్ష పార్టీల ప్రాతినిధ్యంతోనే సాధ్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి(పీఎస్ఆర్), పార్టీ మండలఅధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రామ్‌సింగ్, రవి, నర్సింహ్మారెడ్డి, సోమన్న, బస్వ మల్లేషమ్, సోమసుందర్ పాల్గొన్నారు.

బహుజనులు ఐక్య పోరాటాలు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సరైన న్యాయం జరుగలేదని, న్యాయమైన హక్కుల సాధనకు బహుజనులు ఐక్య పోరాటాలు చేయాలని దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి అన్నారు. డివిజన్‌కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ద్వారా వచ్చిన రాజ్యాంగ ఫలాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన న్యాయబద్ధంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దేవదాసు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన పాశికంటి హేమలత అనారోగ్యంతో బాధపడుతుండగా ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ రూ. 5వేల సాయం గురువారం అందజేశారు. రామాజంనేయులు, శ్రీనివాస్, శ్రీకాంత్, ఇమ్రాన్ ఉన్నారు.

పరామర్శ



రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్‌లో దొరగొల్ల మల్లేష్ (25) క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇబ్రహీంపూర్ చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మండలంలోని కుర్చపల్లిలో తాడ వారి మాధవరెడ్డి ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గొడుగుల పంపిణీ



పాలకుర్తి: వీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి యాకయ్య గురువారం ఐదు గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి రాఘవరావు, జలగం కుమార్, పులి గణేష్, భూమ రంగయ్య పాల్గొన్నారు. అలాగే పదో తరగతి పరీక్షలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5వేల నగదు ప్రోత్సాహకం అందజేయడం జరిగిందని యాకయ్య తెలిపారు.

వాటర్ ప్యూరిఫయర్ అందజేత

మండలంలోని ఈరవెన్ను పాఠశాలకు 2001–2002 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.35వేల విలువ చేసే వాటర్ ప్యూరిఫయర్‌ను అందజేశారు. బిర్రు సోమేశ్వర్, అనుమల కుమార్, ఎల్లబోయిన నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ బాక్స్‌ల అందజేత

బచ్చన్నపేట: మండలంలోని ఆలింపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన టీచర్లు రమణి, మమతలు సౌండ్ బాక్స్‌లను బహూకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంద కృష్ణను కలిసిన శ్రీకాంత్‌గౌడ్



దేవరుప్పుల: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించిన తరుణంలో హైదరాబాద్‌కు చేరిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ గురువారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

దేవరుప్పుల: అక్రమ దందాదారులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఊర సృజన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని దాదాసాహెబ్‌కాలనీకి చెందిన షేక్ హైదర్ ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. అలాగే లింగాలఘనపురం మండలం వడిచర్లకు చెందిన ఆరిఫ్ ప్యాసింజర్ ఆటోలో మూడున్నర క్వింటాల్ రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై వివరించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న తరిగొప్పులకు చెందిన మ్యాడల రాజయ్యపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

స్టేషన్‌ఘన్‌పూర్: సమాజ సేవ కార్యక్రమాల్లో యువత ముందుంటూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నెహ్రూయువకేంద్రం యువజన సంఘం అవార్డు గ్రహీత సింగపురం రవి అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో 20 మంది యువకులు కలిసి సింగపురం రవి ఆధ్వర్యంలో యువశక్తి యువజన సంఘంగా గురువారం ఏర్పాటు చేసుకున్నారు.